ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

విశాఖపట్నం కేంద్రం

జాతీయ వార్తలు

తేదీ: 19-09-2024 సమయం : రాత్రి 8 గం. 30 ని.లు

## ముఖ్యాంశాలు

- “స్వచ్ఛతా అభియాన్” గత 10 సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా ఒక ఉద్యమంలా మారిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.
- భారతదేశం శక్తివంతమైన, వైవిధ్యమైన ఆహార సంస్కృతిని కలిగి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
- బయోటెక్నాలజీని ఉపయోగించడం వల్ల తక్కువ ధరలో హైడ్రోజన్ ఉత్పత్తిని అనుమతించవచ్చని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.
- సహకార సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వం నూతన ఉత్సాహాన్ని అందిస్తోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్ - మనసులోని మాట" కార్యక్రమం 114వ సంచిక ఈనెల 29న ప్రసారమవుతుంది.

=======================

స్వచ్ఛతా అభియాన్ గత 10 సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా ఓ ఉద్యమంలా మారిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఈరోజు ఉజ్జయినిలో జరిగిన సఫాయి మిత్ర సమ్మేళనంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సఫాయి మిత్రలు పారిశుద్ధ్య యోధులని, ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. “స్వచ్ఛత అభియాన్” కార్యక్రమం దేశంలో అపూర్వమైన మార్పును తీసుకువచ్చిందని, 2025 సంవత్సరం వరకు కొనసాగే స్వచ్ఛ్ భారత్ మిషన్ రెండవ దశ సంపూర్ణ పరిశుభ్రతా లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్రపతి అన్నారు. ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ఆమె కోరారు.

(వాయిస్ 33 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = =

ఆహార రంగంలో ఆవిష్కరణలు, సుస్థిరత , భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన వరల్డ్ ఫుడ్ ఇండియా - 2024 మొదటి రోజు దృశ్య మాధ్యమ సందేశంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ... భారతదేశం శక్తివంతమైన, వైవిధ్యమైన ఆహార సంస్కృతిని కలిగి ఉందన్నారు. దేశ ఆహార పర్యావరణ వ్యవస్థకు రైతులు వెన్నెముక అని, ప్రభుత్వం వినూత్న విధానాలతో రైతులను ఆదుకుంటోందని తెలిపారు. ఆహార శుద్ధి రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు గత 10 సంవత్సరాల్లో ప్రభుత్వం విస్తృత సంస్కరణలను ప్రవేశపెట్టిందని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = =

హైడ్రోజన్ వినియోగంతో భవిష్యత్‌లో సుమారు 22 లక్షల కోట్ల శిలాజ ఇంధనాల దిగుమతులను 4 లక్షల కోట్లకు తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఢిల్లీలో ఈరోజు జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, వ్యర్థాల నుంచి ఉత్పత్తి అయ్యే హైడ్రోజన్‌ను ఇంధనంగా వినియోగించే మిరాయ్ కార్ ప్రాజెక్టులో ప్రభుత్వం పురోగతి సాధిస్తోందని అన్నారు. బయోటెక్నాలజీని ఉపయోగించడం వల్ల తక్కువ ధరలో హైడ్రోజన్ ఉత్పత్తిని అనుమతించవచ్చన్నారు. భారతదేశాన్ని ఇంధన ఎగుమతి చేసే దేశంగా మార్చడానికి కిలోగ్రాముకు ఒక డాలర్ చొప్పున హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని కేంద్ర మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. భారత్‌ను ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు, 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ మార్కును సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పునరుద్ఘాటించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = =

సహకార సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వం నూతన ఉత్సాహాన్ని అందిస్తోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి సదస్సులో ఇటీవల ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాలను "సహకార్ - సే – సమృద్ధి" పేరుతో కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, అన్ని గ్రామాలు, జిల్లాల్లో సహకార రంగానికి పునర్జన్మ కల్పించడమే సహకార మంత్రిత్వ శాఖ లక్ష్యమని అన్నారు. శ్వేత విప్లవం 2.0 మహిళలకు సాధికారత కల్పించడంతో పాటు, ఉపాధిని సృష్టించిందని, సహకార పరిధిని విస్తరించిందని అన్నారు. సమాజ ఎదుగుదలకు ఈ సహకార సంఘాలు దోహదపడుతున్నాయని అమిత్ షా పేర్కొంటూ...

(వాయిస్ 30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = =

జమ్మూ కశ్మీర్ ను బహుళ రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ప్రధానమంత్రి కాట్రాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నరేంద్ర మోదీ మాట్లాడుతూ... ఆర్టికల్ - 370 రద్దుతో వేర్పాటువాదం, ఉగ్రవాదం క్షీణించాయని.. వాటిని ఇంకా పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. జమ్మూ కశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని.. ఇప్పటికే పార్లమెంటులోనే ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రధానమంత్రి గుర్తు చేశారు.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = = =

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్ - మనసులోని మాట" కార్యక్రమం 114వ సంచిక ఈనెల 29వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. “మన్ కీ బాత్' కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు, సలహాలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్ కు ఈనెల 27వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దేశ ప్రగతికి పరివర్తన కలిగించే శక్తి అని కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన AI ఇండియా కాన్‌క్లేవ్- 2024లో ఆయన మాట్లాడుతూ... AI ప్రయోజనాలను మరింత మంచి కోసం ఉపయోగించుకునేలా చూడడం మన అందరి సమిష్టి బాధ్యత అని అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ AI విప్లవంలో పాల్గొనాలని ఆయన కోరారు. వికసిత్ భారత్ కోసం AI విప్లవాన్ని స్వీకరిద్దాం.. అనేది ఇతివృత్తంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. 'డిజిటల్ ఏజ్‌లో AI జనరేటెడ్ కంటెంట్‌ను గుర్తించడంతో పాటు, వాటర్ మార్కింగ్ పాత్ర'పై FICCI నివేదికను అజయ్ కుమార్ సూద్ ఈ సందర్భంగా విడుదల చేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వరుసగా 3వ సారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రధానమంత్రి జీవన్ యోజనకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. రైతులకు లాభదాయకమైన వ్యవసాయం, ఆదాయంలో పెరుగుదల, పర్యావరణ కాలుష్యాన్ని పరిష్కరించడం ఈ పథకం లక్ష్యం. పథకంలోని సవరణలు, అధునాతన జీవ ఇంధనాలకు ఆర్థిక సహాయం అందించింది. ఈ ప్రాజెక్టు ప్రతిపాదనల్లో కొత్త సాంకేతికతలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడింది. ఈ పథకం స్థానిక ఉపాధి అవకాశాలను సృష్టించడంలో సహాయపడుతుందని, భారతదేశ ఇంధన భద్రత, స్వావలంబనకు దోహదం చేస్తుందని పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ప్రధానమంత్రి  నరేంద్ర మోదీ ఈ నెల 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు అమెరికాలో పర్యటించనున్నారు. ఈ మేరకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ పర్యటన వివరాలను వెల్లడిస్తూ... ప్రధానమంత్రి పర్యటనలో అనేక ద్వైపాక్షిక, బహుపాక్షిక అంశాలు ఉన్నాయని, ఆయన వివిధ విదేశీ భాగస్వాములతోనూ, వ్యాపార సంస్థల ప్రతినిధులతో, అమెరికాలోని ప్రవాస భారతీయులతోనూ సంభాషిస్తారని తెలిపారు. ఈ నెల 21న డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో జరిగే 4వ “ఇన్ పర్సన్ క్వాడ్ లీడర్స్” సదస్సులో నరేంద్రమోదీ పాల్గొంటారని విక్రమ్ మిస్రీ తెలియజేశారు. అలాగే 22వ తేదీన ప్రవాస భారతీయులతో సంభాషిస్తారని,  23న న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో జరిగే 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'లో ప్రధానమంత్రి ప్రసంగిస్తారని విక్రమ్ మిస్రీ తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉజ్జయిని - ఇండోర్ ల మధ్య 6 లైన్ల జాతీయ రహదారి నిర్మాణనికి దృశ్య మాధ్యమం ద్వారా ఈరోజు భూమి పూజ చేశారు. ఈ రహదారి నిర్మాణానికి సుమారు 1,692 కోట్ల రూపాయల ఖర్చుకాగా, రెండున్నరేళ్లలో ఈ రహదారిని నిర్మించాలని ప్రభుత్వం  లక్ష్యంగా పెట్టుకుంది. ఉజ్జయిని - ఇండోర్ మధ్య ఈ జాతీయ రహదారి పర్యాటకం, సామాజిక పరమైన అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు తొలిసారిగా మహాకాళేశ్వరాన్ని దర్శించుకున్నారు. 'స్వచ్ఛతా హి సేవా పఖ్వాడా' కింద ఆలయ ప్రాంగణంలో రాష్ట్రపతి శ్రమదానం చేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారిణి మాళవిక బన్సోద్ స్కాట్లాండ్‌కు చెందిన కిర్ స్టీ గిల్మర్‌ను ఓడించింది. గిల్మర్‌ను 21-17, 19-21, 21-16తో ఓడించి మాళవిక క్వార్టర్ ఫైనల్స్ లోకి ప్రవేశించింది. రేపు అకానె యమగుచితోమాళవిక పోటీపడనుంది.

========================

చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. రవిచంద్రన్ అశ్విన్ తన 6వ టెస్టు సెంచరీని సాధించి 102 పరుగులతో బ్యాటింగ్ చేయగా, రవీంద్ర జడేజా 86 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. బంగ్లాదేశ్ బౌలర్ హసన్ మహ్మద్ 4 వికెట్లు తీశాడు.

========================

========================